:: "శ్రీమద్రామాయణం – బాలకాండ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 06.10.2021 ::

:: గానం : పద్మశ్రీ - ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ప్రముఖ నేపథ్య గాయకులు. ::

01. పల్లవి : బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం । బహురూప ధారునికి బ్రహ్మోత్సవం ।
శ్రీ భూ సతులతో శరణాగతులతో । ఏడు కొండలపైన ఎంచక్కగా ... ।

బ్రహ్మ రూపునికి బ్రహ్మోత్సవం । అఖిల లోకాల అమృతోత్సవం ।
సుర సమూహాల సరసోత్సవం । వేంకటేశ్వరుని విజయోత్సవం ॥ ॥ బ్రహ్మాండ ॥

02. చరణం: శేష వాహనమెక్కి శాంతినే కలిగించు । చిన్నశేషుని ఎక్కి చింతలను పోకార్చు ।
సింహవాహన శౌరి శౌర్యమునే పెంచు । హంస వాహనమెక్కి హాయినే కలిగించు ।
ముత్యాల వానల్లు ముంచి హరిపై కురియ । ముత్యాల పందిరిలో ముద్దాయెరా ।

బ్రహ్మ రూపునికి బ్రహ్మోత్సవం । అఖిల లోకాల అమృతోత్సవం ।
సుర సమూహాల సరసోత్సవం । వేంకటేశ్వరుని విజయోత్సవం ॥ ॥ బ్రహ్మాండ ॥

03. చరణం: కల్పవృక్ష విహారి కలిదోష హారియై । సర్వభుపాలురకు సిరులను కలిగించు ।
మోహినీ కృష్ణులుగా మోహము తొలగించు । గరుడ వాహనమెక్కి ఘనరాస్యమును చూపు ।

హనుమంత సేవలో అభయమ్ము ప్రసాదించు । గజ వాహనంబుపై భ్రాంతినే తొలగించు ।
సూర్యప్రభను మించి అక్షీణతను పెంచు । శ్రీవత్స వక్షుడై ఆ చంద్రప్రభను విహరించు ।

రథమెక్కి మనోరథమెక్కి మలిన వాంఛలను తృంచగా ।
రయమెక్కి హరి హయమెక్కి కరుణ వీక్షణము పంచగా ।
అకళంక చక్రమంత ప్రకటించి ధర్మార్థ కామమోక్ష మొనరించు ।
శ్రీధర మనోహర మది పలికె ।

గోవిందా హరి గోవిందా । గోవిందా హరి గోవిందా ।
ఆపదమొక్కుల గోవిందా । అనాధ రక్షక గోవిందా ।
గోవిందా హరి గోవిందా । గోవిందా హరి గోవిందా ।

\- - -